# హామీలు అమలు చేయాలి..

**బకాయిలు చెల్లించాలి**
**బెల్లంపల్లిలో భారాస ఆధ్వర్యంలో వంటావార్పు..**
**తన్నీరు హరీశ్‌రావు**

**అగ్నిధార న్యూస్ బెల్లంపల్లి):**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని భారాస డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. భారాస ఆధ్వర్యంలో చేపట్టిన 'పోరుబాట' కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డులో వృద్ధులు, దివ్యాంగులు, మహిళలతో నిర్వహించిన సదస్సు, వంటావార్పు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500కే వంటగ్యాస్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. 33 నెలలకు మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున రూ.82,500, వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు చేయూత పింఛన్ల కింద రూ.66 వేల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.హామీలు, బకాయిలను వెంటనే అమలు చేయకపోతే మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల తరఫున భారాస ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



బకాయిలు చెల్లించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.కార్యక్రమంలో భారాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# హామీలు అమలు కావాలే... లేదంట్టే కుర్చీ, దింపుడు పక్క

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**
**తెలంగాణ ప్రజల సొమ్ము, ఢిల్లీకి, అన్నదమ్ముల గాళ్ళల్లో గల గల**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండీడ్:**

మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీల అమలులో చేయడంలో విఫలమైందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నంచర్ల గేటు లో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై ఉమ్మడి గండీడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరుబాట నిరసన కార్యక్రమానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్దాల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఆపాలనే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని అన్నారు. మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయల పథకం ఊసే లేదని అన్నారు. ఆడపిల్లలకు స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, 200 పింఛన్లను 2 వేల వరకు పెంచి ప్రజల శ్రేయస్సు కోసం కృషిచేసిన కెసిఆర్ గొప్ప నాయకుడని అన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ సర్కారు ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా



ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాసారం శ్రీనివాస్ రెడ్డి,మహమ్మదాబాద్ గండీడ్ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి గోపాల్, పెంట్యానాయక్, నంచర్ల సర్పంచ్ సుంకిరెడ్డి గాయత్రీ దేవి, సుజాత సర్పంచ్, సోమ్లా నాయక్,గోపాల్ రెడ్డి ,వెంకట్ రామ్ రెడ్డి,రామచంద్రారెడ్డి, సాయి రెడ్డి, తిరుమల్ రెడ్డి, బి రాజు, చిన్న రెడ్డి, రాజేశ్వర్, అశోక్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యువ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఏవిఆర్ గ్లోబల్ స్కూల్లో

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండి:డ్**

గండీడ్ లో కె.వి.ఆర్ గ్లోబల్ స్కూల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ మరియు గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు మరియు శ్రీకృష్ణుని జీవిత విశేషాలను తెలియజేసే కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. "శ్రీకృష్ణుని జీవితం మనకు ధర్మం, సత్యం, ప్రేమ మరియు కర్తవ్యనిర్వహణ యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తుంది. విద్యార్థులు శ్రీకృష్ణుని బోధనలను ఆదర్శంగా తీసుకొని మంచి పౌరులుగా ఎదగాలి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేయడం మనందరి బాధ్యత. పండుగలు కేవలం ఆనందాన్ని మాత్రమే కాకుండా, మన జీవితానికి అవసరమైన మంచి విలువలను కూడా నేర్పుతాయి" తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిహెచ్



వెంకటేశ్వర, వెంకట్ రాములు, రమేష్, మధుసూదన్, ప్రిన్సిపాల్. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బ్లీచింగ్ సరఫరా చేశారు... బిల్లుకు సున్నం పెట్టారు!

**బోనకల్ మేజర్ పంచాయతీలో రూ.1,02,500 బకాయిల బాగోతం?**

**మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారంటూ సరఫరాదారు ఆవేదన**

**రికార్డులు బయటపెడితే అసలు నిజాలు తేలుతాయంటూ కిషోర్ డిమాండ్**

**భద్రాద్రి** బోనకల్ మేజర్ గ్రామపంచాయతీ అవసరాల కోసం బ్లీచింగ్ సున్నం సరఫరా చేశామని, ప్రతి విడత సరఫరాకు సంబంధించి కార్యాలయ సిబ్బంది సంతకాలు కూడా తీసుకున్నామని.. అయితే బిల్లులు చెల్లించే సమయానికి మాత్రం కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆర్ఎస్ ఎంటర్‌ప్రైజెస్, ఖమ్మం ప్రతినిధి పి.కిషోర్ ఆరోపించారు. తనకు రావాల్సిన సుమారు రూ.1,02,500 బకాయిలను చెల్లించకుండా మూడు నెలలుగా జాప్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. 2024లో బోనకల్ మేజర్ గ్రామపంచాయతీకి బ్లీచింగ్ సున్నం సరఫరా చేసేందుకు అప్పటి కార్యదర్శి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంగీకారం కుదిరిందని కిషోర్ తెలిపారు. అందుకు అనుగుణంగా పలు దఫాలుగా బ్లీచింగ్ సున్నం సరఫరా చేశామని, సరఫరా చేసిన ప్రతిసారీ కార్యాలయ సిబ్బంది నుంచి స్వీకరణకు సంబంధించిన సంతకాలు తీసుకున్నామని పేర్కొన్నారు. అయితే సరఫరా చేసిన సామగ్రికి సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని గత మూడు నెలలుగా ప్రస్తుత కార్యదర్శిని కోరుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని కిషోర్ ఆరోపించారు. ఇప్పటికే సుమారు రెండేళ్లుగా బకాయిల కోసం ఎదురుచూస్తున్నామని, పలు గ్రామపంచాయతీలకు పెండింగ్ బిల్లులు వచ్చినప్పటికీ తమ బిల్లును మాత్రం చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. ప్రస్తుత ప్రభుత్వం గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, తమ విషయంలో మాత్రం చెల్లింపు జరగడం లేదని ఆయన పేర్కొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం



**అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా అప్రమత్తంగా పనిచేయాలి: ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్**

**అగ్నిధార న్యూస్,( రామగుండం) :**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ రెండో దశపై రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక బాధ్యులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ రెండో దశలో ప్రతి ఓటు కీలకమని అన్నారు. అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా పార్టీ నాయకులు, బాధ్యులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రతి డివిజన్‌లోని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల వివరాలను పరిశీలించి, ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు.అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, ప్రత్యేక బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్




**అభివృద్ధి పనులకు ప్రాధాన్యమివ్వాలని సూచన**

**అగ్నిధార న్యూస్ ,(అంతర్గాం) :**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, మౌలిక వసతులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమావేశంలో ప్రభుత్వ అధికారులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మడేలేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ 7వ డివిజన్‌లో నిర్వహించిన శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులకు, స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ రమాదేవి శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు 8,000 ఆర్థిక సహాయం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం పగిడ్యాల్ గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మమ్మ చనిపోవడంతో ఒక్కొక్కరు ఎవరికి తోచిన కాడికి వారు సహాయం చేయడంతో మొత్తం 8,000/-బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నీరటి శివయ్య, వార్డ్ మెంబర్ చెంచు అంజిలయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య టీచర్,కుమ్మరి కృష్ణయ్య, గోవిందు, కుమ్మరి కాశిమప్ప, కుమ్మరి రంగన్న, కుమ్మరి నారాయణ, కుమ్మరి కృష్ణయ్య తండ్రి పేరు ఎల్లయ్య, కుమ్మరి హనుమయ్య, కుమ్మరి శ్రీనివాస్ డ్రైవర్, కుమ్మరి నాగేష్, కుమ్మరి నవీన్, కుమ్మరి నరేష్, కుమ్మరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాల అసత్య ప్రచారం

**కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్**

**కురవి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కురవి మండల కేంద్రంలో బాలగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

